ప్రథమ సాంఘికుడు

[టాల్‌స్టాయిచే ప్రణీతము]

శతావధాని

వేలూరి శివరామ శాస్త్రి గారిచే

ఆంధ్రీకృతము

1924

చెన్నపురి

ఆంధ్రపత్రికా ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

ప్రథమ సాంధికుఁడు

[టాల్‌స్టాయిచే ప్రణీతము]

శతావధాని వేలూరి శివరామ శాస్త్రిగారిచే ఆంధ్రీకృతము

పాత్రములు

[సంసారి, ఆతనిభార్య, తల్లి, తాత, కూఁతురు, పొరుగింటివాఁడు, నలుగురు గ్రామపెద్దలు, స్త్రీలు, ముదియలు, ఆఁడుపిల్లలు, మగపిల్లలు, భూతాధిపతి, ఆతనిమంత్రి, వేలిగాఁడు, అనుదయ్యము, కొన్నిదయ్యములు, పారావాఁడు ద్వారపాలకులు.]

౧-వ అంకము

[మొట్టమొదట కల్లుబట్టీ దింపినవాఁడు]

సంసారి:—[దున్నుచు పైకి చూచి] నడిప్రొద్దయినది. ఇఁక ఊడఁదీయ వచ్చును. ఊఁ! పద! అలసిపోతివా? ముదిడొక్కా? మఱొక్కమాఱు. దానితో సరి. పిదప అన్నము. నేను అన్నమును ఇచటికి తెచ్చికొనుట మంచి ఊహాయే. ఇంటికి పో నక్కఱలేదు. నూతిప్రక్కల కూరుచుండి రెండుమెతుకులు తిని విశ్రమింతును. ఇంతలో ఎడ్లు కూడ కొంచెము మేయఁగలవు. పిదప ఈశ్వరానుగ్రహమున సకాలముననే దుక్కిపని ముగియును.

[వేలిగాఁడు అను దయ్యము ప్రవేశించి ఒక పొదచాటున దాఁగియుండును]

వేలి:—చూచితివా వాఁ డెంత మంచివాఁడో! ఈశ్వరుని స్మరించుచునేయున్నాఁడు. అబ్బాయీ! క్షణకాలము ఆఁగు——కొలఁదికాలములోనే ఈదయ్యమును స్మరించు చుందువు. నే నా అన్నపుగడ్డను లాఁగివేసెదను. ఇఁక అది



దొరకక నీవు కొట్టుకొందువు. వెదకులాడుదువు. ఆఁకలి రెపరెపలాడఁగా తిట్టి దయ్యమును తలఁతువు.

[అన్నపుగడ్డను తీసి ఆతఁ డేమిచేయునోయని నిరీక్షించుచు పొద వెనుక కూరుచుండును.]

సంసారి:—[నాఁగలి ఊడఁదీసి] ఈశ్వరానుగ్రహము! [ఎద్దుల నూడఁదీసి అన్నపు మూట కట్టిన చెట్టుకడకు వెళ్లి] నాకు ఆఁకలి కరకర లాడుచున్నది. ఇంటిది పెద్ద అన్నపుగడ్డ కట్టినది. అదంతయు నేను తినఁగలనా? [కొమ్మకు కట్టిన మూట తాఁకి] పోయినదే! ఇంకను లోపలగా నున్నదా? [పట్టుకొని ఎత్తి] లోపలఁగాను లేదు. ఏమైనది? [అని విదిలించును.]

వేలి:—[పొద వెనుక] ఊఁ ఊఁ వెదుకు వెదుకు! అది గట్టిగా నాకడ ఉన్నది లెమ్ము.


[అని క్రింద పడవైచి దానిమీఁద కూరుచుండును.]

సంసారి:—[నాఁగలి కదల్చి మరల మూట విప్పి] ఏమిది! ఆశ్చర్యము! పెద్దవింత! ఇట ఎవరూ లేరు. అన్నము పోయినది. ఒక వేళ పిట్టలు తిన్నయెడల కొన్ని మెతుకులు క్రిందను పడి యుండును. ఇచట ఎవరూ లేనిపోయినప్పటికి అన్నము ఎటులో మాయమైనది.

వేలి:—[లేచి చూచి] ఆ! ఇఁక ఇతఁడు దయ్యమును ఆహ్వానించును.

సంసారి:—మంచిది. అది ఇఁక దొరకునట్లు తోఁపదు. పోనీ! నేను ఆఁకలిచే చచ్చిపోవను. ఎవరో తీసికొనిన - తీసి కొందురుగాక! తిందురుగాక! అది వారికి సుఖమిచ్చుఁగాక!

వేలి:-[ఉమిసి] ఛీ పాడు సంసారి! వీఁడు వీరిని వారిని తిట్టుట బదులు 'అది వారికి సుఖమిచ్చుఁగాక!' అని మాత్రః ఆశీర్వదించుచున్నాఁడు! ఇట్టివానికి ఎవఁ డేమి చేయఁ గలఁడు?



[సంసారి విశ్రాంతి గొన శయనించి హరిస్మరణ మొనర్చి ఆవులించి నిదురించును. వేలిగాఁడు పొదచాటునుండి వెలువడి వచ్చి] ఇపుడు మా రాజుతో మాటలాడుట ఆవశ్యకము. మా అధిపతి—'సి వెప్పుడును నరకమునకు తగినంతమంది కిర్షకులను తీసికొనిరావేమి? చూడు ఎంతమంది బ్రాహ్మణులు కోమటులు క్షత్రియులు లోనగు అన్ని జాతులవారును క్రిక్కిఱిసియు చున్నారో!' అని దండించు చుండును. ఇటువంటివానిని సాధించుట యెటులు? ఇతనిని స్వాధీనపఱచుకొను ఉపాయ మేదియు లేదు. అతని నోటిలోని అన్నమును నేను అపహరించలేదా? ఇంతకంటె ఎక్కువ నే నేమి చేయఁగలను? అప్పటికీ ఇతఁడు కలఁగఁబడి తిట్టఁడు. నా నేరుపు అంతయు ముగిసినది. మంచిది. నేనుపోయి ఈ విషయమును మా నాయకునకు విన్నవించుకొందును.

[అని నేలలో దూఱి అంతర్ధానము చేయును.]

౨-వ అంకము

[నరకమునందు ఒక ప్రదేశము. దయ్యముల రేఁడు సింహాసనాసీనుఁడై ఉండును. మంత్రి వ్రాతపనిముట్లతో క్రింద కూర్చుండును. ద్వారపాలకులు ఇరుకెలఁకుల నిలువఁబడియుందురు. వేఱువేఱు పనులలో అధికారము కల దయ్యములు కుడి ప్రక్కను తలుపునకు దాపుగా ఎడమ ప్రక్క పారావాఁడును నిలువఁబడియుందురు. భూతాధిపతిముందు వస్త్రాదులచే అలంకృతుఁడగు ఒక దయ్యము నిలువఁబడియుండును.]

అలం. దయ్యము:—ఈ మూఁడేండ్లనుండి నేను ౨౨౦౦౦గి మందిని సంపాదించితిని. ఇపుడు వారందఱు నా పరముగానున్నారు.

భూతాధిపతి:—మంచిది. నీకు శుభము. వెళ్లుము. [అతఁడు కుడివైపునకు పోవును] [మంత్రితో] నేను అలసితిని. ఇంకను పని చాలా ఉన్నదా యేమి? ఇంకనూ ఎవరి విన్నపములు కలవు? ఇంకను రావలసియున్న వెన్ని?

మంత్రి:—[వ్రేళ్లమీఁద లెక్కిడుచు దయ్యములను కుడివైపునకు పోవ సంజ్ఞ చేయును. నిర్దేశింపఁబడిన ప్రతిదయ్యము నమస్కరించుచు కుడిప్రక్కకు జరుగును.] మనకు బాఁపనదయ్యముయొక్క విజ్ఞాపనము అందియున్నది. అతఁడు మొత్తముమీఁద ౧౯౩౬ గురిని కొనివచ్చినాఁడు. కోమటిదయ్యము ౭౬౮౩ గురిని. ఉద్యో

గులనుండి ౩౪౨౩ గురు వచ్చిరి. స్త్రీలు మొత్తము ౨౦౩౭౫౩. ఇందు వివాహితలు ౧౮౬౩౧౫. కన్యలు ౧౭౪౩౮. ఇఁక మిగిలినవారు ఇద్దఱు. ప్లీడర్ల దయ్యము. సంసారుల దయ్యము. ఇప్పటికి వెరసి ౨౨౦౦౦౫ మంది.

భూతాధిపతి:-మంచిది. అటులగుచో అంతయు నేఁడే ముగించుట మేలు. [పారావానితో] వారిని ప్రవేశపెట్టుము.

[ప్లీడర్లదయ్యము ప్రవేశించి నమస్కరించును.]

నీ విషయ మెటు లున్నది?

ప్లీడరు దయ్యము:— [నవ్వుచు చేతులు జాడించుకొనుచు]

సరిగానె యుండె నా సకలమాత్రోవ
కఱదూప మనఁ దెల్లగా దేవదేవ!

సృష్టి మొదలుకొని ఇటువంటివారిని నేనుచూచి యుండలేదు.

భూతాధిపతి:—ఏమీ చాలమందిని సంపాదించికొనివచ్చితివా?

ప్లీడరుదయ్యము:—ఎక్కువ మొత్తమునుబట్టి కాదు. ౧౩౫౦ మందియే కాని వీ రందఱు విచిత్రులు. దయ్యములను గూడ సిగ్గుపఱచునంతవారు. వీరు మాకంటె ఎక్కువగా మనుష్యులలో భేదము కల్పింపఁ గలరు. నేను వారిలో ఒక క్రొత్త పద్ధతిని ప్రవేశపెట్టితిని.

భూతాధిపతి:—అది యేమి?

ప్లీడరుదయ్యము:—పూర్వము ప్లీడర్లు జడ్జీలవద్ద తనాయితుగా ఉండి జనులను మోసగించుచుండువారు. ఇపుడు నేన జడ్జీలనుండి విడిగానే పనిచేయుటకు ఏర్పాటు చేసితిని. ఎవరు లెస్సగా ధన మిత్తురో వారు వారి పక్షమున నుందురు. వారు గాలి పోగుచేసి కేసుల పుట్టింప పాటు పడుదురు. జనులకు ప్లీడర్లకు నడుమ నుండు చెట్టు క్రింద ప్లీడర్లు గుమస్తాలు మొదలగు ఉద్యోగులు కూడ మాకంటె ఎక్కువగా జనులలో భేదము పుట్టింపఁగలరు.

భూతాధిపతి:—మేలు. నాకు వారిని చూడవలె నని యున్నది. సరియె. నీవు వెళ్లవచ్చును.

[అతఁడు కుడివైపునకు పోవును.

[పారావానితో] చివరవానిని ప్రవేశపెట్టుము.

[సంసారుల దయ్యము అన్నపుగడ్డ చేకొని ప్రవేశించి దండప్రణామ మొనరించును.]

సం-దయ్యము:—నే నిఁక ఇటులు ఎంతో కాలము బ్రదుకలేను. నాకు వేఱేపని దయచేయుఁడు.

భూతాధిపతి:—వేఱేపని యేమి? ఏమి వదరెదవు? లెమ్ము. అర్థయుక్తముగా మాటలాడుము. నీ విజ్ఞాపనపత్త్ర మిటు తెమ్ము. నీవు ఈవారములో ఎంతమంది సేద్యగాండ్రను తీసికొనివచ్చితివి?

రెండవ అంకము

సం-దయ్యము:—[ఏడ్చుచు] ఒకఁడునూ లేఁడు.

భూతాధిపతి:—ఏమి? ఒకఁడూ లేఁడా? నీ ఉద్దేశమేమి? నీవేమి చేయుచుంటివి? నీ వెచట సోమరిపెత్తనములు చేయుచున్నావు?

సం-దయ్యము:—[మూలుగుచు] నేను సోమరిగా తిరుగుట లేదు. ప్రతి నిమిషమున నా ప్రతినరమును పని చేయుచునే యున్నది కాని లాభము లేదు. నేను వారిలో దూఱి మూటలోని అన్నపుగడ్డ ఎత్తుకొని పోఁగా ఆతఁడు తిట్టి గగ్గోలుపడుటకు బదులు అది ఎత్తుకొనిపోయినవానికి మేలు చేయును గాక అని ఆశీర్వదించినాఁడు.

భూతాధిపతి:—ఏమి యేమి? ఏమి సములు చున్నావు? ముక్కు చీఁదుకొని సరిగా అర్థయుక్తముగా మాటలాడుము. నీ మాటలవలన ఎవనికీ తలాతోఁకా తెలియదు.

సం-దయ్యము:—అచట దున్నుకొనుచున్న ఒక సంసారి కలఁడు. అతఁడు తినుటకు అన్నము తెచ్చుకొన్నాఁడు. తినుటకు అంతకన్న వేఱేమియు లేదు. సేను ఆ యన్నము దొంగిలితిని. న్యాయముగా అతఁడు నన్ను తిట్టవలసి యుండెను; కాని ఆతఁ డేమి చేసెనా? 'ఎవరు దానిని తీసికొనినారో అది వానికి సుఖ మిచ్చును గాక' అని. నేనా అన్నమును ఇదిగో [పైకెత్తి] తెచ్చితిని:

భూతాధిపతి:—సరి. మిగిలినవారి మాట?

సం-దయ్యము:—వారందఱూ అదేమాదిరి. ఒకనినిఁ గూడా తీసికొని రాలేకపోతిని.

భూతాధిపతి:—నాముందు శూన్యహస్తాలతో కానిపించుటకు నీ కెంత ధైర్యము? అది చాలక ఈ అన్నపుగడ్డను చూపఁ దెచ్చితివా? ఇది యేమిహాస్య మనుకొంటివా? నీ వీ నరకమున నివసించి సోమరితన మను అన్నమును తిన నెంచితివా? మిగిలిన దూత లందఱూ వారి శక్తికొలఁది పాటుపడుచున్నారు చూడు! వారు [ప్రేతతో చూపుచు] ఒక్కొక్కరు పదివేలు ఇరువదివేలు రెండులక్షలు సరఫరా చేయుచున్నారు. నీవో శూన్యహస్తములతో రెండు అన్నపు మెతుకులతో తయారయి ఏకులు వడుకుదువా? నీవు ఊరక వాగుదువు. పాటుపడవు; అందువలననే నీకు వారిపై అధికారము లేదు. కాని మంచిది నాయనా నీకు ఒకటియో రెండో ఉపదేశింతును.

సం-దయ్యము:—అయ్యా! తాము నన్ను శిక్షింపనిముందు నా మనవిని ఆలకింపుఁడు. మిగిలిన దూత లందఱికీ కడు సులభము. బ్రాహ్మణులు వైశ్యులు స్త్రీలు ఆహా! వారెంత సులువు? బ్రాహ్మణుఁడు గాని రాజు గాని దొరకిన చాలును. విటుఁ చెప్పిన నటు విందురు. కోమటియు అంతే.

వానికి డబ్బు చూపి లోభమును లేపవచ్చును. అది వానికి ముక్కు తాడే. స్త్రీలును అంతే. వారికి సొగసుదనము. తీయని తినుబండాలము. ఇఁక సంసారులు. వీరితో పని తలనుండి తోఁకకు వచ్చును. ప్రొద్దుటినుండి చీఁకటిపడు వఱకూ—కొన్ని వేళల నడిజామువఱకూ—పాటుపడుచునే యుండును. ఈశ్వరస్మరణము మానియుండఁడు. ఇఁక వానిని లొంగఁదీయు టెటులు? అయ్యా! నన్ను వీరి నుండి తొలఁగింపుఁడు. ఇది నా చావుకు వచ్చినది. ఇంతే కాక తమకుఁగూడ కోపకారణ మైనది.

భూతాధిపతి:—ఓరి సోమరిపోతా! నీవు దగా చేయుచున్నావు. నీ వితరుల విషయమై మాటలాడి లాభము లేదు. వారు బ్రాహ్మణులమీఁద వైశ్యులమీఁద స్త్రీలమీఁద చలా యించుచున్నారు. ఏల? వారితో ఎట్లు సంచరింపవలెనో వా రెఱుఁగుదురు. వారికోసము క్రొత్తబోనులను గూడ పన్నిరి. అడుగో ప్లీడరులదూత—అతఁడు క్రొత్తపద్ధతుల కనిపెట్టినాఁడు. నీవును కొంత ఆలోచించి చేయవలసి యుండఁగా ఏవో రెండు మెతుకులను ఎత్తుకొనివచ్చి ఏమే మో వాగుచున్నావు. అబ్బ! ఎంతపని! వారి చుట్టును వలలు పన్నుము. ఎందులోనో ఒకందులో పడక మానరు. నీవు సోమరివై తిరుగుచు వారిని స్వేచ్ఛగా వదలుటచే నీ సంసారులు రెచ్చిపోయినారు. వారికి ప్రాణాధార మగు

అన్నము పోయినను లక్ష్యపెట్టరు. ఇంకను వారిమార్గములలోనే ఉండి వారి స్త్రీలకును అటులే నేర్పుచో ఇఁక మన అధీనతకు రారు. ఏదో కనిపెట్టు. మొత్తములో నీకు చేతనగునంత మంచివారిని కొంతమందిని లాఁగుకొని రమ్ము.

సం-దయ్యము:—నాకు అయోమయముగా ఉన్నది. నన్ను పోనిండు. నే నిఁక ఎంతమాత్రమును నిభాయింపలేను.

భూతాధిపతి:—[కోపముతో] నిభాయింపలేవా? అయితే నీ ఊహ ఏమని? నీపని నేను చేసేదా?

సం-దయ్యము:—నేను నిభాయింపలేను.

భూతాధిపతి:—చాలవా? కొంచె మాఁగు. ఓరీ! అదో! ఆ చువ్వ లిటు తెమ్ము; ఊఁ ఒక్కచఱపు.

[ద్వారపాలురు వానిని పట్టుకొని బాదుదురు]

సం-దయ్యము:—అయ్యో! అయ్యో! అయ్యో!

భూతాధిపతి:—ఏమైన ఆలోచించితివా?

సం-దయ్యము:—అయ్యో! అయ్యో! నే భరింపఁజాలను.

భూతాధిపతి:—మరి కొన్ని చఱపుల్లు! [ద్వారపాలురుచఱతురు] ఏమేని తోఁచినదా?

సం-దయ్యము:—ఆఁ ఆ.

భూతాధిపతి:—చెప్పు.

సం-దయ్యము:—వారి నందఱను నా పిడికిటిలోనికి రావింపఁగల ఉపాయ మొకటి తట్టినది. అయితే తమరు నన్ను ఆతని పాలేరుగా ఉండు ఏర్పాటు లనుగ్రహింపవలెను. ముందుగానే నా ఉపాయమును వివరింపఁజాలను.

భూతాధిపతి:—మంచిది. నీవు మూఁడేండ్ల లోపుగా ఈ మహాపాతకమునకు ప్రాయశ్చిత్తమును చేసికొనకున్నచో బ్రతికి యుండఁగనే నీ తిత్తొల్చెదను.

సం-దయ్యము:—ఈ మూఁడేండ్ల లోపుగా వారందఱూ నా వారే యవుదురు.

భూతాధిపతి:—మంచిది. మూఁడేండ్లూ కడఁచినపిదప నేను స్వయముగా వచ్చి చూతును.

3-వ అంకము

[ధాన్యపు కొట్టు. జల్లాలలో నింపఁబడిన ధాన్యము కల బండ్లు నిలువఁబడి
యుండును. సంసారులదయ్యము పాలేరుగా ఉండును. సంసారి జల
నుండి ధాన్యము త్రోయుచుండఁగా బుట్టలలో నించికొని పాలేర
కొట్టున పోయుచుండును.]

పాలేరు:—ఏడు.

సంసారి:—ఎన్ని బల్ల లయినవి ?

పాలేరు:—పుట్టికి బల్ల కదా! ఏడు బల్లలు మూసితిని. ఏడు పుట్లు

సంసారి:—[బండినుండి తొంగిచూచి] ఇఁక అది పట్టునట్లున్నది.

పాలేరు:—పట్ట కేమి? లోని కేగి సవరన చేయుచో ఇంకొక పుట్టి
పట్టును.

సంసారి:—అట్లే చేయుదును. [అని బండి దిగి సవరన బల్లపట్టుకొని
నిష్క్రమించును.]

పాలేరు:—[ఏకాంతమునందు— పాగ తీసివేయును. మిడిగ్రుడ్లు కానఁబడును
ఆతఁడు వచ్చుసరికి నా ముఖము దురదగా ఉన్నది. అట్లు
గోఁకికొందును [ముడివడిన బొమలు, ముమ్మాల ముక్కు, జుంజు
వెంట్రుకలు, వెఱ్ఱి నవ్వు. పెదవులు కనులమీఁదికి ఉన్న చింపిరి కచ
లము బయటఁబడును. గోఁకికొని] ఈ ముచ్చెలనుగూడ తీసి

సెదను. ఆతఁ డున్నపుడు వీలు లేదు. [అని ముచ్చెలుం తీసివైచును. కొంకి వ్రేళ్లు, వెను దిరిగిన అడుగులు, వెండ్రుకలతోఁ గూడిన యరికాళ్లు కానిపించును. గడపమీఁద కూర్చుండి] ఇది మూడవ యేఁడు. గడువు సమీపించినది. ఈయేఁడు పండినపంటకు ధాన్యపు కొట్లు చాలవు. ఇఁక ఈతనికి బోధింపవలసిన దొకటియే శేషించియున్నది. పిదప అధిపతి స్వయముగా పరీక్షించుకొనుఁ గాక! నన్ను క్షమించుఁగాక!

[పొరుగింటివాఁడు ప్రవేశించును. పాలేరు తన వికృతాకారమును ఉపసంహరించును.]

పొరుగింటివాఁడు:—సుప్రభాతము.

పాలేరు:—తమకును.

పొరుగిం:—మీ దొర ఎక్కడ?

పాలేరు:—లోపల సర్దఁబోయినాఁడు. అది పట్టనట్లున్నది.

పొరుగిం:—మీ దొరమీఁదికి అదృష్టదేవత ఎట్లు పరుగు లెత్తుకొని వచ్చినది! కొట్లు పట్టనంతపంట! మీ దొరకు ఈ రెండేండ్లు అయినపంట మాకు ఆశ్చర్యముగా ఉన్నది. ఆతనికి ఎవరో భవిష్యత్తు తెలిపినట్లున్నది. పోయినయేఁడు వానలు లేవు. అతఁడు మదగలో విత్తినాఁడు. ఏ ఆసామికీ గుప్పెఁడు గింజలు లేవు. మీదొరకు కళ్లమునిండా కంకులే. ఈ యేఁడు అతివానలు. మీ దొర బుద్ధిసూ

తన్మాత ఎట్టిదో కొండ దిబ్బలలో వి త్తినాఁడు. అందలిపై
పేరు లేకుండా ఊడ్చుకొనిపోయినవి. ఔరా మీ దొర
ఎంతపంట! ఎంతపంట! ఆహా! ఎంత ధాన్యము! ఎం
ధాన్యము! [కొంతధాన్యము చేతిలో పోసికొని బరువు చూచి న
ష్టాట్టు ఊఁది నమలును.]

సంసారి:—[ప్రవేశించి] గంగన్నా! ఏమిటి విశేషాలు?

గంగన్న:—సుదినము. నీ వెంతదూరదృష్టి కలవాఁడవో అదిం
ఇంకా ఆయాయిసంగతు లన్నియు మీ పాలేరుతో చెః
చున్నాను. ఇపుడు ప్రతి వానికీ నీ మీఁదనే చూ
ఇంచు మించు అసూయ అంటే నమ్ము. ఆహా! ఎ
కుప్పలు పడ్డవి! ఎంత కుప్పలు! పది యేండ్లకుఁ గూ
ఈ ధ్యానమునంతయు నీవు తినఁజాలవు.

సంసారి:—ఈ మెలకువ అంతయు పాలేరు దాలెన్నది. [పాలేర
చూపుచు] అది వాని అదృష్టము. పోయిన యేఁడు నాఁగ
కట్టి పంపితిని. అతని కేమి తోఁచెనో కాని వట్టిమదగ నేల
దున్నినాఁడు. నేను వద్దని ఎంత నొక్కి చెప్పినను అచట
విత్తు మని దయ్యపుపట్టు పట్టినాఁడు. చూతమని అట్లే వి
తిని. అంతయు మేలుగనే పరిణమించినది. ఈయేఁడుకూ
దాలెన్న సరిగనే పని పట్టినాఁడు. కొండదిబ్బలమీఁ
పంట!

గంగన్న:—ఆతనికి ఋతుధర్మములు తేటతెల్లముగా తెలిసినటు లున్నవి. నీకు పూరా పంట పండినది. చచ్చు లేదు. [వైశ్యబ్బ్యము] నాకు బస్తా గోధుమలు అప్పు కావలెను. మా పంట అంతయూ తింటిమి. మఱుసటి యేఁట తీర్చెదను.

సంసారి:—మంచిది ఆలాగే.

పాలేరు—[సంసారిని మెల్లగా గోఁకి ఈయవద్దని సంజ్ఞచేయును.]

సంసారి:—[పాలేరుతో] తిరుగుమాట లేదు. [గంగన్నతో] కొలుచు కొనుము.

గంగన్న:—ఇంటికి వెళ్లి గోనె తెత్తును.

పాలేరు:—[తనలో] ఇతనికి పాఁత పద్ధతులు మాఱలేదు...ఇంకను ఇచ్చుచునేయుండును. ఏమాటావినఁడు. కాని కొంచె మాఁగు. ఇఁక ఈయఁడు లెమ్ము.

[గంగన్న నిష్క్రమించును.]

సంసారి:—[గడపపై కూర్చుండి] మంచివాని కెఃదు కీయఁ గూడదు?

పాలేరు:—ఇచ్చుట ఒకటి పుచ్చుకొనుట మరియొకటి. ఇచ్చుట అనఁగా కొండనుండి త్రోయుట. పుచ్చుకొనుట అనఁగా కొండమీఁదికి చేఁదుట. ఇది నేఁటిమాట కాదు. ఇక్ష్వాకులనాఁటిది.

సంసారి:—ఆఁ. ఫరవా లేదు. మనకు కావలసినంత ధాన్యము కలదు.

పాలేరు:—అయితే?

సంసారి:—మన కింకను మూఁడేండ్ల దాఁకా పండకున్నను ఇబ్బంది లేదు. మన మీాధాన్య మంతయు నెత్తిపైని వేసికొందుమా?

పాలేరు:—అదేమి? నేను ఈధాన్యమునుండి నీజీవితమంతయు ఆనందములో ఓలాడిపోవునట్లు చేయఁగల ఒక విచిత్ర మును చేయుదును.

సంసారి:—ఏమి చేయుదువు?

పాలేరు:—నే నొక పానీయమును చేసెదను. అది నీవు బల హీనుఁడ వైనపుడు బలము ఇచ్చును. ఆఁకలి కొన్నపుడ నిండుచేయును. ఏమియు తోఁపక అల్లాడెడునపుడు నిద్ర పట్టించును. దుఃఖము కలిగినపుడు సంతోషము కలిగిం చును. అధైర్యము కలిగినపుడు ఉత్సాహము పుట్టించును ఇట్టిది నేను చేయునది.

సంసారి:—వట్టి చెత్త.

పాలేరు:—నిజమే చెత్త. నేను వట్టి మదగ...ఉల్లారములో వి మన్నటువంటిదే! కొండదిబ్బ...అట్టిదే ఈ పానీయమున

సంసారి:—దేనినుండి చేయుదువు?

పాలేరు:—ఈ ధాన్యమునుండియే.

సంసారి:—అది పాపము కాదా?

పాలేరు:—నీ మాట వినవలసినదేనే! అది పాపమా? ప్రతిదియు మనుష్యుని సుఖమునకే ఈయఁబడినది.

సంసారి:—దాలెన్నా! ఈ చిత్రవిచిత్రము లెచట నేర్చు కొంటివి? నీవు చూచుటకు సాధారణుని వలె ఉందువు అతిగా పాటుచేయుదువు. నాకడ పాలేరుగా కుదిరినది. మొదలు ఒకనాఁడైనను బట్టలు విడిచినటులు ఉతుకు కొన్నటులు కనుపట్టదు. కాని నీకు అన్ని సంగతులు తెలిసి నటులున్నవి. నీ వెచట నేర్చికొంటివి?

పాలేరు:—నాకు తెలియును.

సంసారి:—నీవు చేయు ఈ పానీయము బలకరమేనా?

పాలేరు:— కొలఁది కాలములోనే చూతువుగాని అదిచేయు తమాషా.

సంసారి:—దాని నెట్లు చేయుట?

పాలేరు:—నీ వొకసారి చూచిన తరువాత మరల చేయుట కడు తేలిక. రెండు నల్లీలు కల కుండలు వకపోతగిన్నె మాత్రమే కావలెను.

సంసారి:—అది రుచ్యముగా ఉండునా?

పాలేరు:— తేనె. నీవు రుచి చూచి మరల మానఁగలవా ?

సంసారి:— ఆ ఆలాగా? గంగన్నగారి లోగిలిలో వడపోఁతగిన్నె ఉన్నట్లున్నది. కుమ్మరితోఁ కుండలమాట చెప్పెదను. గంగన్న గోని తీసికొనిరాకముందే వడపోఁతగిన్నె కనుఁగొందము పద.

౪-వ అంకము

[పాక. నడుమ ఒక ప్రాయిపై సారాయిబట్టీ ఉండును. దానిమీఁద నుండి ఆవిరి చుట్టలుచుట్టుకొని ఎగిరిపోవుచుండును.]

పాలేరు—[నల్లీ త్రిప్పి గళాసులో సారా పట్టి క్రోలును] దొరా! భేష్! సిద్ధమైనది.

సంసారి—[గొంతు కూర్చుండి చూచును] ఎంత చిత్రమైన పదార్థము! ఈ కషాయమునుండి ఇదిగో నీరు వచ్చుచున్నది. అసలు నీ వీ నీరు నెందుకు పోనిచ్చుచున్నావు?

పాలేరు—అది నీరు కాదు. అది సారొత్తు పదార్థమే.


సంసారి—అది అంత శుభ్రముగా నున్నదేమి? అది ధాన్యము వలె ఆకుపచ్చగా నుండు ననుకొంటిని. ఇది సరిగా నీరే.

పాలేరు—కొంచెము వాసన చూడుము.

సంసారి—ఆ ఎంత పరిమళము! నోటికి ఎటులుండునో చూతము. కొంచెము రుచి చూడనిమ్ము.

[అని పాలేరు చేతినుండి గళాసును తీసికొనఁ బోవును.]

పాలేరు—అయ్యో! అది పొరలి పడి పోవును! జాగ్రత్త! [నల్లీ త్రిప్పి త్రావి రొట్టలు వేయును] ఇఁక తయారైనది. ఇదిగో తాగు.



సంసారి—[త్రాగి మొదట చప్పరించి మరికొంచెము మరికొంచెము తీసికొని ఉత్తదిచేసి గళాసు ఇచ్చును] మరి కొంచెము! ఈ రెండు బొట్లతో ఏమి రుచి తెలియును?

పాలేరు-[నవ్వుచు]నీకు రుచిగా ఉన్నట్లున్నది. [మరి కొంచెము పోయును]

సంసారి— [త్రాగి] ఆ. ఆలాగుండవలెను ఇంటిదానిని పిలుతును. ఏయ్ పిల్లా! రా రా! తయారయినది. ఉన్నట్లు రా.

[భార్యయు చిన్న పిల్లయు ప్రవేశింతురు.]

భార్య—ఏమి టిది? ఏమిటి ఈ అల్లరి?

సంసారి—మేము బట్టీ దించినది కొంచెము రుచి చూడు!
[గళాసు ఆమెకు ఇచ్చి] వాసన చూడు!

భార్య—[మూచూచి] ఓ సె మ్మా!

సంసారి—తాగు!

భార్య—ఒకవేళ ఇది ఒంటికి అపకారం చెయ్యదుగద!

సంసారి—తెలివి మాలినదానా! తాగు!

భార్య—[తాగి] నిక్కం. బాగా ఉంది.

సంసారి—[కొంచెము మైకము పొంది] సత్యముగా బాఁగుగా నున్నది. కొంచె మాఁగు ఎట్లుండునో! దాలెన్న చెప్పుచున్నాఁడుకదా——ఎముకలలోనుండి బడలిక అంతా ఎగిరి పోవు నని. పసివాండ్రు ముదివాం డ్రగుదు రని, కాదు కాదు. ముదివాండ్రు పసివాం డ్రగుదు రని, ఇపుడే నేను రెండుగళాసులు పుచ్చుకొన్నాను! అపుడే నా ఎముకలన్నియు ఉల్లాసముగా నున్నవి. (ఎమ్మ ఎక్కును) చూచితివా? నీవూ నేనూ ప్రతిదినమూ తాగుచో మరల పిల్లల మగుదుము. సత్తెం! రా! [కౌఁగిలించుకొనును]

భార్య—ఆతలికి పో! ఏమిది! నిన్నిది కొంచె వాణ్ణి చేసింది.

సంసారి—అదో చూడు! దాలెయ్యా నేనూ ధాన్యము పాడు చేయుచుంటి మని నీ వందువు కాని చూడూ మేము ఎట్టి పదార్థమును కనిపెట్టితిమో! ఏమి మంచిదా చెడుదా?

భార్య—తప్పకుండా ముసిలాళ్లని పడుచాళ్లని చేస్తే. చూడు అది నిన్ను ఎంత ఉల్లాసపఱిచిందో. నేను కూడా ఆనందంగా ఉన్నాను. ఊఁ పాడు! కలిసిపాడు! ఆ ఆ ఆ.[పాడును]

సంసారి—అదే త్రోవ. మన మందఱము పడుచు వారమగుదుము.

భార్య—అత్తగారిని కూడా పిలవాలి. ఆవెడ ఎప్పడూ దుఃఖంగాను ధుమధుమ లాడుతూను ఉంటుంది. ఆ వెణ్ణికొత్త పడెయ్యాలి. ఆవిడె పడుచుదైతే కోపం అంథా పోతుంది.

సంసారి—[మత్తుగొని] ఔను. అమ్మమ్మను పిలు! తాతను కూడా! అమ్మాయీ! నీవుపోయి అమ్మమ్మను తాతయ్యను పిలుచుకొనిరా! వారిని పడుచువారిని చేయుదము. ఊఁ పో. ఒకటి రెండు మూడు. ఊఁ వెళ్లు! తుపాకిగుండులాగా [పిల్ల పరువెత్తును. భార్యతో] ఊఁ! మనము ఇంకొక గళాసు!

[పాలేరు గళాసునిండా పోసి ఇచ్చును.]

సంసారి—[త్రావి] మొదట మననోటిలో నాలుకచివరభాగము పడుచుతనము పొందినది; పిదప అది చేతులలోనికి జాఱినది. ఇపుడు కాళ్లలోనికి దిగినది. ఇపుడు నాకాళ్లు పడుచుతనము పొందినట్లు అనుభవము అగుచున్నది. వాని యంతట అవియే కదలుచున్నవి.

[నృత్యము చేయుచు బయలుదేఱును.]

భార్య—[త్రావి] నీవు చాలా తెలివికలవాఁడవు దాలెన్నా! ఊఁ వాయించు.

[పాలేరు డప్పుమీఁద వాయించును. సంసారియు ఆతని భార్య సత్తెమ్మయు నృత్యము చేయుదురు. పాలేరు కనులు మూయుచు తెఱచుచు నవ్వుచు వారి చేఁతులు కనిపట్టుచు డప్పు వాయించుచుండును. పిదప డప్పు మానును. మానినను వారు నృత్యము చేయుచునే యుందురు.]

పాలేరు—అన్నపుగడ్డ లాభించును లెమ్ము. మా నాయకుఁడు తన కిష్టము వచ్చినపుడు వచ్చి చూచుకొనవచ్చును.

[ప్రసన్నదృష్టి కల ఒకముఖము జనపనారవలె నగసిన వెండ్రుకలు కల ఒక ముసలివాఁడు ప్రవేశింతురు.]

తాత—ఏమి యిది? నీకు పిచ్చి యెత్తినదా? అందఱూ పని పాటలు చేసికొనుచుండఁగా ఆడెద వేమి?

భార్య—[ఆడుచు చేతులు తాటించుచు ఓ ఓ ఓ పాడును]


నా పాపపుంజ మంతయు నాదె పోండె
పాపంబు లేకుండు వాఁడె దేవుండు.

అమ్మ—ఓసీ అభాగ్యురాలా! పంటల్లూ పోయులూ ఏమీ బాగుచేయకుండా ఇక్కడ ఆడుతున్నావు?

సంసారి—ఆఁగు! అమ్మ! కొంచె మాఁగు! ఇచట ఏమిజరుగుచున్నదో చూడు! మేము ముసలివారిని పడుచువారినిగా చేయుదుము. ఇదిగో కొంచెము తాగు. [అని గళాసు ఇచ్చును.]

అమ్మమ్మ—నూతిలో కావలసినంత నీరున్నది. [యూచూచి] ఏమి ఇందులో పెట్టారు? అబ్బా! ఏమి ఈ వాసన?

సంసారి-కొంచెము తాగు.



అమ్మమ్మ- [రుచి చూచి] ఓసె మ్మా! ఎవరూ తాగరుకదా!

భార్య-నీ కింకా ఎక్కువ ప్రాణము వచ్చును. నీవుమళ్లీ పద్దెనిమిదేళ్ల పెళ్లికూఁతుర వౌతావు.

అమ్మ- అర్థం లేదు. [త్రాగి] కాని బాగా ఉంది. మన పానీయాలకన్న బాగాఉంది. తాతకుకూడా కొంచెం ఇయ్యి.

[తాత క్రింద గూర్చుండి వద్ద తలయూఁపును.]

సంసారి-ఆయన పుచ్చుకోనకున్న పోనిమ్ము. అమ్మకు మరో లోటా. [అని ఒక లోటా యిచ్చును.]

అమ్మ-అపకారం కలుగకుంటేనే. [త్రేఁచి] కాలుస్తూంది. కాని రుచిగా ఉంది.

భార్య-తాగు. నీ నరాలలో పరిగెత్తుతూ ఉన్నట్లు కనఁబడుతూంది.

అమ్మ-మంచిది. [త్రావును]

భార్య-ఇప్పటికి నీ అడుగులలోకి చేరిందా?

అమ్మ-ఔనే. అది నీలో పరిగెటుతూంది. అది ఇక్కడ ఉన్నట్లు అనుభవం ఔతూంది. తేలిక చేస్తూంది. రా. మరికొంచెం పొయ్యి. [మరల త్రాగి] భేష్. నేను మళ్లీ పిల్లనైనాను.

సంసారి- నే చెప్పలేదా?

అమ్మ-మా ఆయన ఎంతో కాలం ఈలోకంలో ఉండకుండా పరలోకంలోకి వెళ్లడం ఎంత దురదృష్టం! నేను నా పడుచుతనంలో ఏలా ఉన్నానో ఆతఁడు చూసేవాఁడు.

[పాలేరు డప్పుకొట్టును. దంపతులు నృత్య మొనర్తురు. అమ్మ నడుమక
వచ్చును.]

అమ్మ—ఆట అనఁగా ఇదా? నేను చూపిస్తా చూడు[ఆడును] ఇదీ
మాదిరి! తర్వాత ఇల్లా, ఇల్లా, చూసావా?

[తాత బట్టీవద్దకు పోయి సల్లీ త్రిప్పి మద్యము నంతయు నేలపై ప్రవహింప
జేయును.]

సంసారి—[చూచి తాతకడకు పరువిడి] ఓరి ముసలిముండాకొడుకా
నీవు చేసినది ఇదా? ఇంతమంచి పదార్థమునా పాఱ
బోయుట? ఓరి మతిమాలిన ముదిగొడ్డా! [అతని ఆవలికి త్రో
సల్లీక్రింద గళాసు పట్టి] నీవంతయు ఉత్తది చేసితివి.

తాత—ఇది చెడుదికాని మంచిది కాదు. నీవూ నీవారునూ తిఁ
టకు దైవ మింత ధాన్యము పుష్కలముగా ఈయఁగ
దానిని ఈ దయ్యపు సారాయిగా మార్చి వేయుదురటరా
దీనివలన మేలులేదు. ఈ పాడుపనిని మానుము. కానిచ
నీవు చత్తువు. ఇతరులనూ చంపుదువు. నీవు దీనిని పానీం
మని తలఁతువా? ఇది అగ్గి. నిన్ను కాల్చిచంపివేయును

[అని అగ్గినుండి కొఱకచ్చు గొని నేలమీఁదఁ బడినసారాయిని ముట్టించు
అదె భగ భగ మని మండిపోవును. అందఱూ భయముతో చూతురు.]

౫ వ అంకము

[పాకలోపల. పాలేరు ఒక్కఁడే ప్రవేశించును. అతని తిరుగుడు కాళ్లు, మిడిగ్రుడ్లు, కన్నులమీఁదికి వ్రాలుచున్న పల్లతల మొదలగు భయంకరాకారము కానఁబడును.]

పాలేరు—ధాన్యము పుట్లకు పుట్లు ఉన్నది. ఎక్కడా కొట్లు చాలుట లేదు. ఇపుడితఁడు రుచిమరగినాఁడు కూడా. మరల మేము సారాయి ఒక పీపా దింపి దాఁచితిమి. మేము ఎవరినీ అనవసరముగా ఆదరించి విందు చేయఁ బోవము కాని ఎవరివలననైనా పని పట్టినపుడు వారిని ఆదరింతుము. ఇతనికిని ఇతనితాతకును పంపకము చేయవలసియున్నది. ఆస్తిలో తాతకు ఏమీ లేకుండ ఇతనికే పంచిపెట్టుటకుఁగాను గ్రామ-పెద్దల రావించి వారికి కల్లువిందు ఏర్పాటు కావించితిని. నా మూఁడేండ్ల గడువు నేఁటితో ఆఖరు. నా పనియు నెఱవేఱినది. మా రాజుగారు వచ్చి పరీక్షించుకొనుఁగాక! ఆతఁడు చూచునెడ నేను సిగ్గిలవలసిన పని లేదు.

[భూతాధిపతి నేలలోనుండి పైకి ఆవిర్భవించును.]

భూతాధిపతి—సమయమయినది! నీవు నీ అన్నపుగడ్డపాతకమును పోఁగొట్టుకొంటివా? నేను స్వయముగా వచ్చి చూతునని నీతో చెప్పితిని. నీ వా సంసారిని తోవకు తెచ్చితివా?

పాలేరు—పూర్తిగా. నీవే పరీక్షించుకొనుము. వారు కొందఱు ఇక్కడ గుమికూడుదురు. ఇదిగో ఈ ప్రాయిలో దూఱి వారు చేయునది చూడు. నీకు సంపూర్ణముగా తృప్తి కలుగును.

భూతాధి—[ప్రాయిలో దూఱి] చూతము.

[సంసారియు నలుగురు ముదుసలి గ్రామ - పెద్దలును ప్రవేశింతురు. భార్య కుంపటి మో. వానితో వెనుకనుండి ప్రవేశించును. అందఱు గుండ్రముగా కూర్చుందురు. భార్య కొంచెము దూరముగా కుంపటి పెట్టి ఊదుచు చీకులు కాల్చును ముసలివారును సంసారియు పరస్పరము ధన్యవాదములు పలికికొందురు.]

ముసలి—పానీయము ఇంకను ఎక్కువ తయారుచేసితివా?

పాలేరు—ఔను. మనకు కావలసినంతా దింపితిమి. విలువగల వస్తువులను ఏల వృథాచేయవలెను?

౨ ముసలి—నికారసుగా దింపుట చేస్తైనదా?

పాలేరు—ఓ. మొదటికంటె ఎక్కువగా.

౨ ముసలి—నీ వెక్కడ నేర్చుకొంటివి?

పాలేరు—ప్రపంచకమున తిరుగ మొదలిడుచో అనేకవిషయములు తెలియును.

3 ముసలి—ఔనౌను నీవు తెలిసినవాఁడవయ్యా!

[భార్య లోనికిఁ జని సారాయి గళాసులు తెచ్చును.]

సంసారి—పోయుము.

[భార్య గళాసులలో పోసి యిచ్చును.]

భార్య—మాకు న్యాయం చేయండి.

ముసలి—[త్రావి] మీకు సుఖం. ఆహా మంచిది! ఇది సూటిగా అన్ని సంధులలోనూ ప్రవహించు చున్నది. అటువంటిదే మంచిదని నా ఊహ.


[తతిమ్మా ముగ్గురును తాగుదురు. భూతాధిపతి ప్రోయినుండి లేచును. పాలేరు అతనిని సమీపించి నిలువఁబడి.]

పాలేరు—[భూతాధిపతితో] ఇపు డేమి జరుగునో చూతుము. నేను కాలితో కొంచెం ఆమెను [కాలుజాడించుచు] ఇట్లా అందును. సారాయి తొణికి క్రింద పడును. వెనుక ఇతఁడు తన నోటిలో ముద్దపోయినపుడు కిమ్మన లేదు కాని సారా యిబొట్టు చిందుచో ఏమి చేయునో చూతుము.

సంసారి—ఓసీ! మరల పూరించి వరుసగా అందఱకు ఇమ్ము — మొదట మన స్నేహితునకు ఇచట, పిదప వెంకయ్యగారి సాంబయ్యకు.

[భార్య గళాసులు పూరించి నిర్ణీత ప్రకారము ఈయఁబోవును. పాలేరు కాలు అడ్డము పెట్టును. ఆమె తొట్రుపడి గళాసు తలక్రిందు చేయును.]

భార్య—ఆహా! ఏమి ఈ అనుగ్రహము? కింద పోయింది! నాకు అడ్డం వచ్చి ఏల అటూ ఇటూ చేస్తావు?



సంసారి—[భార్యతో]మోట పశువా! నీ వేళ్లన్నియుబొటన వేళ్లే పైఁగా ఇతరులను తిట్టుటకు బయలుదేఱినది! చూడండి ఎంత మంచి పదార్థమును పాఱఁబోయు చున్నదో !

భార్య—నేను చేయూ లనిచేయలేదు.

సంసారి—చేయవలయు ననియే చేసితివి. నిజముగా. నేను వచ్చుచున్నాను ఉండు! నేలమీఁద పాఱఁబోయుట ఎటులో బుద్ధి చెప్పెదను. [పాలేరు కేసి చూపుడు వ్రేలి చూపుచు] నీవునూ ధూర్తా! త్రొక్కట పెట్టుదువూ? వీరిచుట్టూ ఏల కదం త్రొక్కెదవు? పో దయ్యాలలోకి పో!

[భార్య మరల పూరించి గళాసులను వరుసగా ఇచ్చును.]

పాలేరు— [ప్రాయి దాపునకు పోయి భూతాధిపతితో] చూచితివా! లోఁగడ నోట్లో ముద్దకు ఏమీ అనని వాఁడు ఇప్పు డొక కల్లుబొట్టుకు పెండ్లమునుతిట్టి నన్ను నీకడకు-దయ్యముకడకు పంపి వేయుచున్నాఁడు.

భూతాధి—సంతుష్టుఁడ నయితిని. మేలు.

పాలేరు:—కొంచె మాఁగు. బుడ్డి ఖాళీ కానిమ్ము—పిదప ఏ మగునో చూతువు. ఇప్పటికే వారు పరస్పరము తేనెమాట లాడుకొనుచున్నారు. ఇఁక వారు నక్కవినయములు చూపుదురు.

సంసారి:—అయ్యా స్నేహితులారా! నా వ్యాపారములో మీ అభిప్రాయ మేమి? చాల కాలమునుండి మా తాత నాకడనే ఉండి ఉండి ఇపుడు దౌహిత్రునికడకు పోయినాఁడు. ఆస్తి పంచుకొని తన వాటా ఆతని దఖలు పఱుప తలఁచు

చున్నాఁడు. మీరు బాగుగా ఆలోచింపుఁడు. మీరు వి
కులు. మీరు లేనియెడల మాకు తలలు లేనట్లే. ఈయూ
మొత్తములో మీ కాలిగోరుకు పోలినవాఁడు లేఁడు
పోత్రము కాదు——ఉదాహరణముగా తెల్పెదను - భీము
అయ్యన్న——ఈయనను ప్రతివాఁడూ పెద్ద తలకాయ అ
చెప్పఁడా ? ఇఁక నా ఉద్దేశము నిక్కముగా తెల్పెదన
అయ్యన్నా! నీవు ముందూ తలిదండ్రులు తరువాతా. ఇఁ
సరప్ప అంటే మాకు పాఁత స్నేహితుఁడే.

౧ ముసలి:-[సంసారితో] యోగ్యునితో మాటలాడుట మంచిఁ
అది వివేకము సంపాదించు త్రోవ. అది సరిగా నీకు పట్టినఁ
నిన్నుమాత్రము పోలువాఁ డెవ్వఁడు ?

౨ ముసలి:-వివేకము ప్రేమా కలవాఁడవు-అందుల కనియే
వంటే నాకు ప్రాణం.

3 ముసలి:-నీ వంటే నాకు ఇష్టం. దానిని తెలుప నాకు
మాటలు రావు. నేఁడే ఈవిషయమును మా ముస
దానితో చెప్పుచున్నాను.....

౪ ముసలి:-స్నేహితుఁడు. సరియైన స్నేహితుఁడు.

పాలేరు:-[భూతాధిపతిని చేతితో తట్టి] వినుచుంటివా అన్నియ
అసత్యాలే. నోళ్లు నుతించుచుండఁగా మొసలు వెక్కిరించు
చున్నవి. ఇదివఱకలా దూషించుకొని ఇపుడు ఈ కల

విందు వచ్చుసరికి తోఁకలు ఆడించు నక్కలవలె ఎంత తియ్యని మాట లాడుకొనుచున్నారో! ఇదంతయు కల్లు నుండియే ఉద్భవించుచున్నది.

భూతాధి:-భేష్. ఆ కల్లు మంచిది. ఇట్లే వా రసత్యపరులై యున్నచో ఇఁక మన ఇలాకాలో వారే. చాలా బాగున్నది. తృప్తిపడితిని.

పాలేరు:-కొంచె మాఁగు. రెండవ సీసాకూడా ఉత్త దగునెడల ఇంకా తమాషా.

భార్య:-[పోయుచు] ఇంకో లోటా.

౧ ముసలి:-ఇఁక ఎక్కువ కాదా? ఐనను తాగుదును. [త్రాగి] యోగ్యునితో త్రావుట ఆనందము.

౨ ముసలి:-తాగకుండా ఉండఁగలగడమే! మీకు సుఖ మగుఁ గాక!

3 ముసలి:-స్నేహితులారా! మీకు ఆనందము.

౪ ముసలి:-ఇది సరియైనసారా. మన మానందింతము గాక! మేము మీకు సరిగా న్యాయముచేయుదుము. అదంతయు నా పని.

౧ ముసలి:-నీ పనియా? నీదే కాదు. నీకంటె పెద్దలున్నారు. వారు చెప్పినట్లు.

౨ముసలి:- నాకంటె పెద్దలు పెద్దవెధవలు. ఎక్కడినుండి వచ్చావో అక్కడికి పో.

3 ముసలి:-ఇంతవఱకూ నీ వెవరు? వెధవా!

౪ ముసలి:-అతఁడు చెప్పుచున్నది నిక్కం. వాఁడెందుకు? ఇతఁ డూరక మాకు విందుచేయుట లేదు. ఆతనికి కావలసినది స్వవ్యాపారము. అది సరిగా తీర్పుచేయఁబడును. నీవు మాత్రము విందుచేయుచుండుము. మమ్ము సరిగా గౌరవింపుము. ఎందుచేతనంటే నీకు నాతో పని ఉందికాని నాకు నీతోడు లేదు. నీ వసలుపందికి అన్నవో తమ్ముఁడవో.

సంసారి:-అది నీవే! ఎందులకు అఱతువు? నన్ను మాయం చేస్తావు? పొట్టలు నింపునపుడు మీ రందఱూ తిండిలో మొండు.

౧ముసలి:-నీ వేమిటి మహాడాబు చేయుచున్నావు? చూడు నీ ముక్కు మెలిపెట్టకపోతే.

సంసారి:-చూతాము ఎవరి ముక్కో.

౨ ముసలి:-నీవే మహా మేటివా? పో దయ్యాలలో కలిసి. చావు. నేను నీతో మాటలాడను. నేను లేచిపోదును.

సం:-[ఆతని పట్టుకొని] ఏమి నీవుమనగోష్ఠిని చెఱతువా?

౨ ముసలి-నన్ను పోసి లేదా నేను వారినీ వీరినీ సాయం పిలు
స్తాను.

సం-నేను పోనీయను. నీ కేమి హక్కు కలదు- వారి-

౨ ముసలి-ఈ హక్కు. [అని కొట్టును.]

సం-[మిగిలిన వారితో] అయ్యా అయ్యా చూశారా?

[వా రొకరిపై నొకరుపడి అందఱూ కలగలుపుగా మాటలాడుదురు.]

౧ ముసలి-ఎందుచేత నంటే పండుగ కాఁబట్టి పనీపాటా లేకుండా
రిజాలాగా కాలక్షేపం చేస్తున్నాం కాఁబట్టి.

౨ ముసలి-నే నంతయు సమకూర్పఁగలను.

3 ముసలి-మాకు కొంచెము పొయ్.

సంసారి-[భార్యతో] మరో సీసా పట్టుకో రా.

[అందఱు మరల గుండ్రముగా కూర్చుండి త్రాగుదురు.]

పాలేరు-[భూతాధిపతితో] నీవు గ్రహించితివా? వారిలోని
తోఁడేటినెత్తురు జాగరిల్లఁజేయఁబడినది. అట్లుకాఁగా
వారు తోఁడేళ్లవలె భయంకరులై పోయిరి.

భూతాధిపతి-అది మంచి పానీయము. నాకు సంతసముగా
నున్నది. తృప్తి అయినది.


పాలేరు-కొంచెె మాఁగు. మూఁడవ సీసా ఖాళీ కానిమ్ము.
విషయము లింకను మరీ తృప్తిగా నుండును.



౬ వ అంకము

[ఊరివీథి. కుడిప్రక్క కొందఱు ముదిసులును తాతయు దుంగలమీద కూర్చుండియుందురు. వీథినడుమ స్త్రీలు మగపిల్లలూ ఆఁడుపిల్లలు వలయాకారముగా ఉందురు. వారందఱు గుండ్రముగా తిరుగుచున్నా ఆట ఆడుచుందురు. కల్లుపాకనుండి గోల వినఁబడును. త్రావుటచేఁ గలుగు త్రుళ్లింతల చప్పుడు వినఁబడును. ఒక ముసలివాఁడు తూలుమాటలతో కరతాళముచేయుచు వచ్చును. సంసారి ఆతనిముందు నడచుచుండును.]

తాత—ఆహా! ఎట్టి పనులు! ఎట్టిపనులు! ఏరువాక పున్నమనాఁడు పాలేరుల కుదుర్చుకొనుట నాఁగళ్లు చేయించుకొనుట ఏఁడికోలలు చెక్కించుకొనుట మోకులు పలుపులు వేయుట ఈ మొదలైనవి కాని భార్యాబిడ్డలతో పెద్దలతో తన సంసారపు చిక్కులు సంప్రతించుటకాని పురాణమువినుట కాని ఇటువంటివికాక- ఇంతకంటె వేఱే ఏమిపను లుండును? కుఱ్ఱవాం డ్రగుచో చెడుగుడో లేక ఏదో ఆట. అదుగో ఆడుచున్నారు!- చూడ ముచ్చట అగుచున్నది. [పాకలోపల కేకలూ కేలిసలూ] అయితే ఈమాదిరిపను లెట్టివి? ఇవి దుర్మార్గములలోనికి దింపును. ఇవి రాక్షసకృత్యములు. ఇవి వారికి ఆనందకరములు. కావలసినదానికన్న ఎక్కువ ఉండుచో ఇటువంటిబుద్ధులు పుట్టును.



౬ వ అంకము

[ఊరివీథి. కుడిప్రక్క కొందఱు ముదియలును తాతయు దుంగలమీద కూర్చుండియుందురు. వీథినడుమ స్త్రీలు మగపిల్లలూ ఆఁడుపిల్లలు వలయాకారముగా ఉందురు. వారందఱు గుండ్రముగా తిరుగుచున్నా ఆట ఆడుచుందురు. కల్లుపాకనుండి గోల వినఁబడును. త్రావుటచేఁ గలుగు త్రుళ్లింతల చప్పుడు వినఁబడును. ఒక ముసలివాఁడు తూలుమాటలతో కరతాళముచేయుచు వచ్చును. సంసారి అతనిముందు నడచుచుండును.]

తాత—ఆహా! ఎట్టి పనులు! ఎట్టిపనులు! ఏరువాక పున్నమ నాఁడు పాలేరుల కుదుర్చుకొనుట నాఁగళ్లు చేయించుకొనుట ఏఁడికోలలు చెక్కించుకొనుట మోకులు పలుపులు వేయుట ఈ మొదలైనవి కాని భార్యాబిడ్డలతో పెద్దలతో తన సంసారపు చిక్కులు సంప్రతించుటకాని పురాణమువినుట కాని ఇటువంటివికాక— ఇంతకంటె వేఱే ఏమిపను లుండును? కుఱ్ఱవాండ్రగుంపో చెడుగుడో లేక ఏదో ఆట. అదుగో ఆడుచున్నారు!— చూడ ముచ్చట అగుచున్నది. [పాకలోపల కేకలూ కేలిసలూ] అయితే ఈమాదిరిపను లెట్టివి? ఇవి దుర్మార్గములలోనికి దింపును. ఇవి రాక్షసకృత్యములు. ఇవి వారికి ఆనందకరములు. కావలసినదానికన్న ఎక్కువ ఉండుచో ఇటువంటిబుద్ధులు పుట్టును.

[తప్పఁద్రావి తూలి పడుచున్న మనుష్యులు కొందఱు ప్రవేశించి చఁ
టులు చఱచుచు ఆఁడుపిల్లలను పట్టుకొందురు.]

ఆఁడుపిల్లలు-వదులు బుల్లెన్న తాతా! ఛీ ఏమి టది? నీకు ప
తోయిందా?

మగపిల్లలు-ఓయ్! మన మందఱము సందులోకి పోదాం
ఇక్కడ ఆడ్డానికి ఇఁక వీలు లేదు.

[ఆడుకొనుచున్న వా రందఱు నిష్క్రమింతురు.]

సంసారి-[తాతకడ కేగి] నీ కిపు డేమి దక్కినది? పెద్దలందఱ
సమస్తమును నాకే యిత్తురు. [బుగ్గలుపొడిచి] ఇది నీకు. తె
సినదా? అంతయు నాదే! నీకేమియు లేదు. వారంతే
వారే నీతో ఇటులు చెప్పుదురు లే.

[గ్రామ- పెద్దలు నలుగురు ఒక్కసారిగా చెప్పుదురు.]

౧ ముసలి-ఏల యనఁగా ఏది యెట్టిదో నాకు తెలుసు.

[అని తూలుమాటలతో చెప్పును.]

౨ ముసలి-అందఱూ నామాటవింటారురా
ఎందుకంటే వృద్ధపక్షిని రా. [పాడును]


3 ముసలి-మిత్రమా! పిరియ మిత్రమా!
పిఁడియత్తరమి త్రత్తరమా!

౪ ముసలి-పాకలో వొంకాయి పక్కలో వొంకాయ్
ఏకన్నె ఎక్కడా తల దాచుతుందోయ్

[అనిపాడుచు] ఇహా రండి.

[గ్రామ-పెద్దలు పరస్పరము హస్తముల గ్రహించి తూలుచు జంటజంటలుగా ఒకజంట వెనుక ఒకజంట నిష్క్రమించును. సంసారి పాకకై మరల కొన్ని అడుగులు వైచి చేరకముందే క్రిందపడిపోయి తెలియరానిమాటలాడును. గురుగురు మని ధ్వని చేయుచుండును. తాతయు అటునున్న మునియలును లేచి అవలకు వెళ్ళిపోవుదురు. పాలేరు భూతాధిపతియు ప్రవేశింతురు.]

పాలేరు:-చూచితివా ఇపుడు వారిలోని పందినెత్తురు ఉద్గతమైనది. తొంటేళ్ల నుండి పందు



లుగా మార్జీరి. [సంసారిని చూపుచు] అదుగో ఇతఁడా బురదలో పడి పందివలె గురుగురుమనుచున్నాఁడు.

భూతాధి:-నీవు జయించితివి. మొదట నక్కలు పిదప తోఁడేళ్లు ఇపుడు పందులు! అదీ పానీయ మనఁగా! అది నక్కలు తోఁడేళ్లు పందులు వీని నెత్తురుకషాయ మనుకొందును.

పాలేరు-ఓ కాదు. నే నతనికి ధాన్యముమాత్రమే ఎక్కువ అగునట్లు చేసితిని. తనకు సరిపడునంత ధాన్యము మాత్రమే ఉన్నపుడు నోటిముందరి అన్నపుగడ్డ ఎగురఁగొట్టినను కోపపడలేదు. ఏమి చేయవలయునో యెఱుఁగనంత ఎక్కువ పంట పండఁగానే తనిలోని నక్కనెత్తురు తోఁడేటినెత్తురు పై కుబికినది. ఆతనికి సర్వదా లోన జంతు రక్తముండును. కాని దానిదిమాత్రము పైచెయ్యి కాలేకపోయినది.

భూతాధి-మేలు. నీవు ఘనమయినవాఁడవు. నీవు నీ అన్నదోషమునకు ప్రాయశ్చిత్తము చేసికొంటివి. ఇఁక వారికి కల్లు త్రావుట మాత్రమే ఆవశ్యకము. ఇంచుమించుగా వార[illegible] ఇఁక మనవారే.

సమాప్తము

ఆంధ్రపత్రికా కార్యాలయము, మద్రాసు—౧౯౨౪.